## క్లుప్తంగా

### రికవరీ మొబైల్ అందజేత



**ఖలీల్‌వాడి:** నగరంలోని ఆరవటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నిజాంకాలనీకి చెందిన సుమయ్య బేగంకు మొబైల్ అందించినట్లు ఎస్సై సాయికుమార్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు.. ఈ నెల 4న సుమయ్య బేగం షాపింగ్‌కి వెళ్లి ఆటోలో తిరిగి వస్తుండగా మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్‌లో ఎంట్రీ చేయగా, మొబైల్‌ను ట్రాక్ చేసి ఆమెకు అందజేశారు. ఎవరైనా ఫోన్‌ను పోగొట్టుకున్నట్లయితే వెంటనే సమీపంలోని పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేస్తే, సంబంధిత పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి ఫోక్ రికవరీ చేస్తామని ఎస్సై తెలిపారు.

### సత్కారం



**నిజామాబాద్‌నాగారం:** జిల్లాకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర బాలల రక్షణ, బాలల హక్కుల కమిటీ సభ్యులు దేవయ్యను మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ అధికారిణి రసూబీ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాల ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నిజామాబాద్ సిటీ:** ఈ నెలా 21న నిజామాబాద్‌లో ప్రారంభించే గిరిజా కంటి వైద్యశాల కార్యక్రమానికి జగిత్యాల్ ఎమ్మెల్యే సంజీవ్ కుమార్‌ను నిజామాబాద్ రోటరీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం నిజామాబాద్ రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల విశాల్ ఆధ్వర్యంలో సభ్యులు జగిత్యాల్‌కు వెళ్లి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి గిరిజా కంటి వైద్యశాల కార్యక్రమానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పీబీ కృష్ణమూర్తి, జగదీశ్వర్ రావు, శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

### మొదలైన బీటీ రోడ్డు పనులు



**నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్)లో మంగళవారం బీటీరోడ్డు పనులు మొదలయ్యాయి. గ్రామంలో బస్తీ దవాఖానా నుంచి బైపాస్ రోడ్డు వరకు 270 మీటర్ల మేర రోడ్డును వేస్తున్నారు. పట్టణ ప్రగతి నిధులు రూ. 20లక్షలు దీనికి మంజూరు కాగా గ్రామంలో పూర్తిగా దెబ్బతిన్న చోట రోడ్డును వేశారు. కాలూర్ రోడ్డు నుంచి ఖానాపూర్ వరకు రూ. కోటి నిధులతో బీటీరోడ్డు పనులకు ఇటీవలే టెండర్లు పూర్తిగా కాగా.. పనులు వారం రోజుల్లో మొదలుకానున్నాయి.

### మద్యం దుకాణాల్లో తనిఖీలు

**మాక్లూర్:** మాణిక్‌భండార్, మాక్లూర్‌లలో మద్యం దుకాణాలను మంగళవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. ఇటీవల ఫుల్ బాటిల్ లిక్కర్‌పై ప్రభుత్వం రూ.40 తగ్గించింది. కొన్ని మద్యం దుకాణాల్లో తగ్గించి అమ్మకుండా పాత రేటుకే విక్రయిస్తున్నారనే ఫిర్యాదుల మేరకు అధికారులు మద్యం దుకాణాల్లో తనిఖీలు చేసినట్టు తెలుస్తోంది. దుకాణంలో ప్రస్తుతం నిల్వ ఉన్న పాత స్టాక్ పూర్తయ్యే వరకు అదే ధరకు విక్రయించుకోవచ్చన్నారు. కొత్త స్టాక్‌పై పాత ధర వసూలు చేయరాదని, అలా ఎవరైనా చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

### మానవత్వం చాటిన న్యాయవాదికి సన్మానం

**ఆర్మూర్‌టౌన్:** ఆర్మూర్ పట్టణంలోని బార్ అసోసియేషన్‌లో మంగళవారం మానవత్వం చాటిన న్యాయవాది పెద్దోళ్ల దేవన్నను మంగళవారం న్యాయవాదులు శాలువాతో సన్మానించారు. నందిపేట్‌లోని రాంనగర్ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్న శబరి(60) అనే మహిళ ఆదివారం రాత్రి మృతి చెందగా మృతదేహాన్ని తన కుమారుడు ఉంటున్న అద్దె ఇంట్లోకి అనుమతించలేదు. దీంతో అదే కాలనీలో ఉంటున్న న్యాయవాది దేవన్న అంత్యక్రియలు ముగిసేంత వరకు తన ఇంటిని వాడుకునేందుకు అవకాశం ఇచ్చి మానత్వం చాటుకున్నారు. దీంతో బార్ అసోసియేషన్ సభ్యులు దేవన్నను అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- నగర మేయర్ దండు నీతూ కిరణ్
- నగరంలోని 41, 45వ డివిజన్లలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



45వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న మేయర్, కార్పొరేటర్ హేమలత

**నిజామాబాద్‌నాగారం:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నగర మేయర్ దండు నీతూ కిరణ్ తెలిపారు. మంగళవారం నగరంలోని 41, 45వ డివిజన్‌లలో సీసీ రోడ్డు పనులకు సంబంధించి మేయర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. 41వ డివిజన్‌లోని చంద్రశేఖర్ కాలనీలో రూ.10 లక్షలతో అలాగే సెయింట్ పాల్ స్కూల్ వెళ్లే దారిలో రూ.3 లక్షలతో రోడ్డు పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. నగరంలోని అన్ని డివిజన్లలో అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఇందిర, ఆకుల హేమలత, నాయకులు చంగుబాయ్, అహ్మద్, శ్రీనివాస్, శివ చరణ్, మున్సిపల్ ఇంజనీర్ పావని, అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

**మహిళల ఆరోగ్య భద్రతకు పెద్ద పీట**

**నిజామాబాద్‌నాగారం:** ఇంటికి దీపం ఇల్లాలు అనే నానుడిని నిజం చేస్తూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని నగర మేయర్ నీతూకిరణ్ తెలిపారు. మంగళవారం నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరుగుతున్న ఆరోగ్య మహిళ కేంద్రాన్ని మేయర్ సందర్శించారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ స్నేహతో మాట్లాడి ప్రజల నుంచి వస్తున్న స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ కేంద్రం గురుంచి ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరిరక్షణకై పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందించే విధంగా సేవలను అందిస్తున్నారన్నారు.



ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న మేయర్

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బాడ్సిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాజిరెడ్డి జగన్, సాంబారు మోహన్



రైతులతో మాట్లాడుతున్న బాజిరెడ్డి జగన్

**మోపాల్:** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్ పేర్కొన్నారు. మంగళవారం బాడ్సి సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం క్వింటాలుకు రూ.1962 చెల్లించి మొక్కజొన్నను కొనుగోలు చేస్తుందని తెలిపారు. వర్షాలతో పంట ధరను దళారులు తగ్గించడంతో ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ లింగన్న, రైతు బంధు అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

**కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి**

**ధర్పల్లి:** ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అధికారులను ఆదేశించారు. రామడుగు గ్రామంలో ఆయన మంగళవారం రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్, సిరికొండ మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు తిరుమల్, మోపాల్ మండల పార్టీ అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్ ఉన్నారు.

# కొనసాగుతున్న క్రీడా పోటీలు



మోపాల్: గెలుపొందిన జట్లతో అధికారులు



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

**మోపాల్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్లు పీడీ అబ్బయ్య తెలిపారు. ఖోఖోలో అమ్రాబాద్ మొదటి స్థానం, నర్సింగ్‌పల్లి రెండో స్థానం, కబడ్డీలో మోపాల్-1 మొదటి స్థానం, లింగంపల్లి రెండో స్థానం, వాలీబాల్ పోటీల్లో మంచిప్ప మొదటి స్థానం, కాల్‌పోల్ రెండో స్థానంలో నిలిచాయి. ఎంపీడీవో లింగం, తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండలో..**

**సిరికొండ:** హుస్సేన్‌నగర్‌లో మంగళవారం కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. పీఈటీలు నాగేష్, నవీన్ తదితరులు క్రీడలను పర్యవేక్షించారు.

# ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టాలి

- బీజేవైఎం జిల్లా నేత రాజశేఖర్ రెడ్డి



కలెక్టర్ గది తలుపులకు వినతిపత్రం ఇస్తున్న బీజేవైఎం నాయకులు

**సుభాష్‌నగర్:** జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు రాగా, ఆయన అందుబాటులో లేకపోవడంతో మూసి ఉన్న తలుపులకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుండా బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ చిత్రమిశ్రాకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎర్రం సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమందు విజయకృష్ణ, మండల అధ్యక్షులు యెండల క్రాంతి పాల్గొన్నారు .

# విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న విఘ్నేశ్

**నిజామాబాద్‌అర్బన్:** ప్రయివేటు, కార్పొరేటు పాఠశాల, కళాశాలలో ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పాటైంది. మంగళవారం నగరంలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా విద్య పేరుతో అడ్డూ అదుపు లేకుండా ఇష్టానుసారంగా ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని విద్యా సంస్థలు తిరుపతయ్య కమిటీ ఇచ్చిన సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బోడ అనిల్, రఘు రామ్, కర్క గణేష్, మహేష్ రెడ్డి, లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎంకు లేఖ



బహిరంగ లేఖ విడుదల చేస్తున్న నాయకులు

**ఖలీల్‌వాడి:** రేషన్ కార్డ్ సైట్ ప్రారంభించి అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు సీపీఐ బహిరంగ లేఖను మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు పేదలకు ఇచ్చే ఆలోచన చేయడం లేదని ఆరోపించారు. ప్రతి ఒక్కదానికి తెల్ల రేషన్ కార్డుతో ముడిపడి ఉన్నదన్నారు. 17న జరిగే బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సమావేశంలో నేతలు సీఎం దృష్టికి తీసుకువెళ్లి అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే విధంగా ఒత్తిడి తేవాలని కోరారు. కార్యక్రమంలో నేతలు వై. ఓమయ్య, ఆనంద్, ప్రకాష్ పాల్గొన్నారు.

# 'డెంగీ'పై అవగాహన ర్యాలీ



ఇందల్వాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

**ఇందల్వాయి:** జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి పీహెచ్‌సీ సిబ్బంది మండల కేంద్రంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ..దోమలు కుట్టడం వల్ల డెంగీ వ్యాధి సోకుతుందని, ఈ దోమలు పగటి పూట మాత్రమే కుడతాయని తెలిపారు. డాక్టర్లు నవత, వరలక్ష్మి, మానస, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**సిరికొండలో..**

**సిరికొండ:** జాతీయ డెంగీ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధి నివారణ పట్ల మెడికల్ ఆఫీసర్ అరవింద్ అవగాహన కల్పించారు. సీహెచ్‌వో అనంత్‌రావు, రమేష్, నరేందర్, జ్యోతి, తార పాల్గొన్నారు.



సిరికొండలో..

# 149వ రోజుకు చేరిన 'జిల్లా' దీక్షలు

**బోధన్‌టౌన్(బోధన్):** బోధన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని బోధన్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారానికి 149వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆటో యూనియన్ డ్రైవర్లు అబ్దుల్ రహీం, మహ్మద్ ఇబ్రహీంలు కూర్చున్నారు. ఈ దీక్షలను బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గంగారెడ్డి, సీనియర్ న్యాయవాది హన్మంత్‌రావ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని అర్హతలున్న బోధన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని 149 రోజులుగా దీక్షలు చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, బోధన్‌ను జిల్లాగా ప్రకటించేంత వరకు దీక్షలను కొనసాగిస్తామన్నారు. న్యాయవాదులు శంకర్, నాయక్ సాయిలు, బానోత్ రమేష్, అజయ్ ఉన్నారు.

## సమాచారం..

**నేడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు**

**ఖలీల్‌వాడి:** ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆర్మూర్‌లో నేడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం, మినీ మహానాడును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అధ్యక్షులు దేగాం యదాగౌడ్ మంగళవారం తెలిపారు. ముఖ్య అతిథిగా టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ఇతర నేతలు వస్తున్నారని చెప్పారు.

**గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు**

**డిచ్‌పల్లి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 17 నుంచి 23 వరకు అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు(స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని డిచ్‌పల్లి మండల పరిషత్ అధికారి(ఎంపీవో) నిట్టు కిషన్ రావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో ఎంపీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ.. వర్షాకాలనికి ముందు చేపట్టాల్సిన సన్నాహక పనుల్లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ప్రతి రోజూ రోడ్లన్ని శుభ్రం చేయాలని, గుంతలు పూడ్చివేయడంతో పాటు, రోడ్లపక్కన, పిచ్చిమొక్కలు తొలగించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్యకేంద్రాలు వంటి అన్ని ప్రభుత్వ సంస్థలు, మార్కెట్ స్థలాలు, బస్టాప్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని వివరించారు. ఖాళీ ప్లాట్లను శుభ్రం చేయడం, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, భవనాలను తొలగించాలన్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం, వాటిలో ఆయిల్‌బాల్స్ విసరడం, యాంటీ లార్వా రసాయనాల పిచికారి, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని పేర్కొన్నారు. శుక్రవారం అన్ని గ్రామపంచాయతీల పరిధిలోని అన్ని ఇళ్లల్లో డ్రై డేగా పాటించాలన్నారు.

### లైన్‌మన్ తప్పిదంతో ఎలక్ట్రీషియన్‌కు గాయాలు



మాట్లాడుతున్న సర్పంచ్ యెన్నం రాజారెడ్డి

**సిరికొండ:** మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ బాలకృష్ణ గాయపడటానికి స్థానిక లైన్‌మన్ మోహన్ నిర్లక్ష్యమే కారణమని సిరికొండ సర్పంచ్ యెన్నం రాజారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ.. బోరు మోటారుకు చెందిన తెగిపోయిన సర్వీస్ వైరును సరి చేయాల్సిన లైన్‌మన్, విద్యుత్ సరఫరాలో ఎల్‌సీ తీసుకోకుండా ఎలక్ట్రీషియన్ బాలకృష్ణతో మరమ్మతులు చేయించడానికి విద్యుత్ పోల్ ఎక్కించాడని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేకపోవడంతో తీగలు సరి చేసే సమయంలో షాక్‌కు గురై గాయాల పాలయ్యాడని సర్పంచ్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన లైన్‌మన్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

### లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్ రావు, భక్తులు

**డిచ్‌పల్లి:** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో అసిస్టెంట్ కమాండెంట్స్ సి.ఆంజనేయరెడ్డి, కె.భాస్కరరావు, ఆలయ నిర్మాణ కర్త కీర్తిశేషులు వెంకట్రామ్‌రెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ పట్టాలపై సమగ్ర విచారణ జరిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి నేతలు

**నిజామాబాద్‌అర్బన్:** తెలంగాణ యునివర్సిటీ నుంచి 2021 నుంచి 2023 వరకు ఇచ్చిన పీహెచ్‌డీ పట్టాలపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం కల్యాణ్ మాట్లాడుతూ..తెలంగాణ యూనివర్సిటీ అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఆరోపించారు. విద్యార్థుల దగ్గర డబ్బులు ఇష్టారాజ్యంగా దోచుకుంటుంటే మరోవైపు పీహెచ్‌డీ పట్టాలపై స్కాం జరిగిందన్నరు. 2021 నుంచి 2023 వరకు ఎవరైతే పీహెచ్‌డీ పట్టాలు పొందారో, వారందరిపై సమగ్ర విచారణ జరపాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు పీహెచ్‌డీ పట్టాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. నగర అధ్యక్షుడు అఖిల్, నాయకులు దేవేందర్, ప్రశాంత్, కృష్ణ, సాయి పాల్గొన్నారు .

### పారిశుధ్య వారోత్సవాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**ఇందల్వాయి:** ఈ నెల 17 నుంచి 23 వరకు నిర్వహించే పారిశుధ్య వారోత్సవాలకు మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో రాములు నాయక్ మంగళవారం తెలిపారు. ప్రజలు, పంచాయతీ పాలకవర్గాలు ప్రత్యేక అధికారులకు సహకరించి పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 62,400 | వెండి (కిలో) | 76,000 |
| 22 క్యారెట్స్ | 57,535 | - నిజామాబాద్ బిజినెస్ | |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ రిటైల్ | | హోల్‌సేల్ రిటైల్ |
|---|---|---|---|
| టమాట | 8 15 | క్యాప్సికం | 30 50 |
| బెండకాయ | 20 40 | గాజరుగడ్డ | 30 50 |
| బీరకాయ | 30 60 | పచ్చిమిర్చి | 40 60 |
| దొండకాయ | 20 40 | దోసకాయ | 15 30 |
| బీర్నీసుకాయ | 70 90 | ఆలుగడ్డ | 15 30 |
| కాకరకాయ | 30 50 | గోబిగడ్డ | 10 20 |
| వంకాయ | 50 70 | గోబిపువ్వు | 20 40 |
| పాలకూర | 40 60 | బీట్‌రూట్ | 20 40 |
| మెంతికూర | 40 60 | గోరు చిక్కుడు | 40 60 |
| కొత్తిమీర | 40 60 | చిక్కుడుకాయ | 50 70 |
| పుదీనా | 30 50 | | |

- ఇందూరు

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**
స్క్రీన్-1- కస్టడీ- 1.25,7.25,10.25
ఛత్రపతి(హిందీ)- 4.30
స్క్రీన్-2- సంగీతం స్కూల్-10.40,7.30
విరూపాక్ష-1.35,10.30
ఉగ్రం -4.30
స్క్రీన్-3 - ది స్టోరీ ఆఫ్ ఎ -10.50
కేరళ స్టోరీ(తెలుగు) -1.45,7.30,1030
కేరళ స్టోరీ(హిందీ)-4.30

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**
స్క్రీన్-1- ది కేరళ స్టోరీ(హిందీ)-10.05,1.05, 7.20,10.20
గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ3డీ (ఇంగ్లీష్)- 4.05
స్క్రీన్-2- గార్డియన్స్ ఆఫ్ గెలాక్సీ-3డీ (ఇంగ్లీష్),12.20
కస్టడీ- 6.30,9.40
స్క్రీన్-3- ది కేరళ స్టోరీ(తెలుగు)- 10.20,1.20
1871(హిందీ)-4.25
ఛత్రపతి(హిందీ)- 7.05
సంగీతం స్కూల్-9.50
స్క్రీన్-4- భువనవిజయం-10.30
ఫర్హానా -1.20
పొన్నియిన్ సెల్వన్ భాగం 2-4.20సంగీతం స్కూల్-7.50
ఉగ్రం-10.40

| | |
|---|---|
| దేవి | కస్టడీ |
| నటరాజ్ | ఉగ్రం |
| లలితామహల్ | రామబాణం |
| విజయ్ | విరూపాక్ష |